విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 29 నవంబరు 2024 8 పేజీలు

మహోన్నతుడు జ్యోతిరావుపూలే

విశాలాంధ్ర - కాకినాడ : వెనుకబడిన తరగతుల హక్కుల కోసం, స్త్రీ విద్య కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగింది. కలెక్టర్ షణ్మోహన్, బీసీ సంక్షేమ అధికారి ఎం. లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరాని వారికి, అట్టడుగు వర్గాల ▶మిగతా 2లో..

వైద్యులపై ఫిర్యాదులొస్తే కఠిన చర్యలు

కలెక్టరు చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మధ్యాహ్నం నుండి స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నాయని, నేటి నుండి స్నేహపూరిత వైద్య సేవలను అందించి, రోగులను అక్కున చేర్చుకోవాలని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఆర్డీఓలు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెంట్లు, స్పెషలిస్టులు, వైద్యాధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 4 ఏరియా హాస్పిటల్సు,

3 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,1 జిల్లా హాస్పటల్ కు మొత్తం 64 మంది ప్రత్యేక అధికారులను ఆసుపత్రుల పర్యవేక్షణ నిమిత్తం నియమించినట్టు తెలిపారు. ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆయా హాస్పిటల్‌లో పనితీరు, డెలివరీలు, అవుట్, ఇన్ పేషంట్లకు అందుతున్న వైద్య సేవలు, హాస్పిటల్స్ మంచి పురోగతి సాధించుటకు తీసుకోవాల్సిన అంశాలను పూర్తి అధ్యయనం చేసి, సాయంత్రాని కల్లా జిల్లా కార్యాలయానికి పూర్తి నివేదిక అందజేయాలని ప్రత్యేక అధికారులను కలెక్టరు ఆదేశించారు. నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ హాస్పిటల్స్‌ను వైద్య ఆలయాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ఆలోచన, ఆశయం అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం 9:00 గం.లు నుండి సాయంత్రం 4:00 గం.లు వరకు, అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9:00 గం.లు నుండి సాయంత్రం 5:00 గం.లు వరకు,జిల్లా హాస్పటల్, ఏరియా హాస్పిటల్సు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మూడు షిఫ్టులు ప్రకారం 24 గంటలు పని చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి. మహేశ్వర రావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి. సుజాతా రాణి,డియల్డివో వై.దోసిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడ్డ పీహెచ్సీలకు షోకాజ్ నోటీసులు

కలెక్టరు పి. ప్రశాంతి

విశాలాంధ్ర-తూర్పుగోదావరి : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచేలా వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెంట్స్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ పనితీరు, భవన నిర్మాణాలు, సదరన్ సర్టిఫికెట్లు జారీ, ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్, తదితర 12 అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. అనంతరం

వైద్య అధికారులతో కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్షిస్తూ లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను గుర్తించి వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. నిరుపేదలు,మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రాథమిక, ఏరియా, జిల్లా ప్రధాన ఆసుపత్రులలో ఓపి సేవలు, ల్యాబ్ టెస్టులు, ఐ పి సేవలు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఎన్‌సి డి సిడి 3.0 సర్వే ప్రగతి పై సమీక్షించారు. ఆర్ సి హెచ్ పోర్టల్ లో నమోదు అయిన గర్భిణీలు, పిల్లలు సంఖ్య ను మెరుగు పర్చాలని ఆదేశించారు. సదరన్ సర్టిఫికెట్లు జారీలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె. వెంకటేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యప్రభ, డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ పద్మశ్రీరాణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్.వసుంధర, వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్,జిల్లా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



'హేవలక్'కు మహర్దశ

పర్యాటకంగా అభివృద్ధికి నిధుల మంజూరు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు, రాజమండ్రి పట్టణాల మధ్య ఉన్న గోదావరి పై మొదట వంతెనగా పిలవబడే హేవలాక్ వంతెనను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులను బుధవారం విడుదల చేసింది. మొత్తం నిధులు స్పెషల్ అసిస్టెంట్స్ స్టేట్ ఫర్ ఇన్వెస్ట్మెంట్ పథకం ద్వారా రూ. 94. 44 కోట్లు మంజూరు కాగా మొదటి విడతగా 62. 33 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఇప్పుడు విడుదలైన నిధులు ఖర్చయ్యాక మిగిలిన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల ▶మిగతా 2లో..

నిరుపయోగంగా రెవెన్యూ భవనాలు

విశాలాంధ్ర - సీతానగరం: 2014-19 టీడీపీ ప్రభుత్వం పాలనలో మండల వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ అధికారులు, విఆర్ఓ కోసం సీతానగరం, రఘుదేవపురం, చినకొండేపూడి, ముగ్గుళ్ళ గ్రామాల్లో సుమారు ఒకో భవనానికి రూ.10లక్షల వెచ్చించి భవనాల నిర్మాణం చేశారు. అప్పట్లో ఒక సంవత్సర కాలం ఈ భవనాలను విఆర్ఓలు వినియోగించారు. అనంతరం 2019-24 వరకు అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీ ప్రతి గ్రామం లో సచివాలయం, రైతు భరోసా, ఏఎన్ఎమ్ ▶మిగతా 2లో..

రేపే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకంలో డిసెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కారణంగా ఈనెల 30వ తేదీనే లబ్దిదారులకు పెన్షన్ చెల్లించాలని కలెక్టర్ కె. వెట్రి సెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 1 వ తేదీ ఆదివారం కావున రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం ఈనెల 30వ తేదీ ఉదయం గం.6లకు ప్రారంభించాలని, 30వ తేదీ శనివారం పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి డిసెంబరు 2న పంపిణీ చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఏలూరు జిల్లా లో డిసెంబర్ నెలలో 2,62,836 మంది ▶మిగతా 2లో..

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

విశాలాంధ్ర-ఏలూరు: తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి (పేర్కొన్నారు). గురువారం స్థానిక బడేటి చంటి క్యాంపు కార్యాలయంలో ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించి, సమస్యలను

అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య చికిత్స నిమిత్తం దరఖాస్తు చేయగా ఎన్నికల కోడ్ అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించి మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి మూడవ డివిజన్ ఇంచార్జ్ జాలా బాలాజీ, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, నగర కార్పొరేషన్ మాజీ విప్ గూడవల్లి వాసు, పలువురు కార్పొరేటర్లు, టిడిపి సీనియర్ నాయకులు బెల్లంకొండ కిషోర్,పెద్ది బోయిన శివప్రసాద్,చల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

విశాలాంధ్ర-లింగపాలెం: ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ధర్మాజీగూడెంలోని కొను గోలు కేంద్రాన్ని ఈయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు కొనుగోలు కేంద్రా లను

వినియోగించు కోవాలని కోరారు. గతంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఇబ్బందులకు గురయ్యారని ఈసారి అలా ఉండకూడదని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని దీన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మిల్లర్ల నుంచి ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో దాని ప్రభావం ధాన్యం పై పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లు రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

తాడిచర్లలో కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-కామవరపుకోట: మండలంలోని తాడిచర్ల గ్రామంలో చింతలమ్మ ఆలయం వద్ద అబ్బూరి శ్రీధర్, కాడిగట్టు రైతుల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. అబ్బూరి శ్రీధర్ లావణ్య దంపతుల ఆధ్వర్యంలో ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

అనంతరం ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెదేపా సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనలు ఐక్యమత్యానికి మారుపేరు అన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. భోజనాల అనంతరం మహిళలకు, చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ ఎంపీపీ మద్దిపోటి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు,నెక్కలపు సూర్యనారాయణ, కోనేరు వెంకట్రామయ్య, ఏలూరి హరి, డాన్ దివాకర్, అబ్బూరి లక్ష్మీనారాయణ, వడ్లపూడి దుర్గాప్రసాద్, రాయపాటి రత్న శేఖర్, రాయపాటి మాధవరావు, నల్లమోతుల సత్యనారాయణ, నాగార్జున, కాడిగట్టు రైతులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-పెదవేగి: విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. పెదవేగిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం లో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను గురువారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. క్రీడలలో విజయం అనేది నిరంతర అభ్యాసంతో సాధ్యపడుతుందన్నారు.

ఉపాధ్యాయులు క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు, క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నదని, క్రీడల అభ్యాసనకు అవసరమైన బూట్లు, క్రీడా సామాగ్రిని ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థినీ,విద్యార్థులకు అందిస్తున్నదన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయుల వివరాలు ఫొటోలతో సహా తమ శాఖ ప్రచురించే మ్యాగజైన్‌లో ప్రచురించి మరింత ప్రోత్సహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎన్.సంజీవరావు, ఎ.ఎం.కృష్ణ,బి.వి. మల్లేశ్వర రావు, ఏలూరు జిల్లా సంస్థ ఏలూరు, తూర్పు, కృష్ణా జిల్లాల సమన్వయ అధికారులు భారతి, జి.వెంకటరావు, కె. ప్రేమావతి, ప్రభృతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి.

రెవెన్యూ భవనాలు

(1వ పేజీ తరువాయి)

సెంటర్లు అంటూ భవనాలను నిర్మించారు. దీంతో గత ఐదు సంవత్సరాలుగా ఈ రెవెన్యూ భవనాల పరిస్థితి అగమ్యగోచరంగా మారి శిథిలావస్థకు చేరుతున్నాయి. ఈ రెవెన్యూ భవనాలున్న గ్రామాల్లో సొంత అంగన్వాడీ భవనాలు లేక అద్దె ఇంట్లో అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా 69 కేంద్రాలు ఉండగా 36 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. నిరు పయోగంగా ఉన్న భవనాలను సొంత భవనాలు లేని అంగన్వాడి కేంద్రాలకు కేటాయిస్తే బాగుంటుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు, నాయకులు దృష్టి సారించి ప్రభుత్వ ప్రజా ధనం వృథా కాకుండా భవనాలను ఉపయోగ కారంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

పంపిణీ

(1వ పేజీ తరువాయి)

ఫించన్ దారులకు రూ. 112.68 కోట్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని పేర్కొన్నారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా పరిషత్ సి.ఇ.ఒ ఆర్.విజయరాజు,జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పాల్గొన్నారు.

మహర్దశ

(1వ పేజీ తరువాయి)

చేయనుంది. గత ప్రభుత్వాలు ఈ వంతెనను నిర్లక్ష్యంగా వదిలేశాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదనలను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేశారు. ఈ నేపథ్యంలో వంతెన అభివృద్ధికి మార్గం సుగమమైంది. వంతెన అభివృద్ధితో పాటు వంతెన కింద ఉన్న లంక ప్రాంతాలలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందజేయనుంది. బ్రిటీష్ ప్రభుత్వం కాలంలో 1900 ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం జరిగింది. అప్పటి మద్రాసు గవర్నర్ ఆర్థర్ ఎల్విన్‌బంక్ హేవలాక్ పేరు మీద నిర్మాణం జరిగింది. ఈ వంతెనకు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు పర్యవేక్షణలో ఎఫ్‌టిసి ఇంజనీరు వాల్టన్ పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో సుమారు 100 సంవత్సరాలు రైల్వే శాఖకు ఉపయోగపడిన ఈ వంతెనపై 1997 ప్రాంతంలో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చూపిన చొరవకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచి నిధులను విడుదల చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

జ్యోతిరావుపూలే

(1వ పేజీ తరువాయి)

ప్రజలకు, సాంఘిక న్యాయం కోసం సమాన హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించిన గొప్ప వ్యక్తి అన్నారు. వెనుకబడిన తరగతుల హక్కుల కోసం, స్త్రీ విద్య కోసం ఆయన అహర్నిశలు పోరాడి అత్యున్నత సేవలు అందించారని కొనియాడారు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి. నాగార్జున, కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి ముత్యాల సుబ్బారావు, జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయ పర్యవేక్షకులు, వసతి గృహ సంక్షేమ అధికారి గోవాల సతీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే సంఘ సంస్కర్త

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో అశోక్ నగర్‌లో ఉన్న జ్యోతిరావు పూలే

విగ్రహానికి సిపిఐ నాయకులు, బీసీ సంఘం, టిడిపి నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వివక్షతపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు బలహీన, వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, గోపాలకృష్ణ గోకులే, సీపీఐ మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు,ఇళ్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభ్యున్నతి కృషీవలుడు జ్యోతిరావుపూలే

విశాలాంధ్ర- ముదినేపల్లి : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే చిరస్మరణీయులని పల్లెం పుణ్యేశ్వరరావు అన్నారు. ముదినేపల్లి బస్టాండ్ సెంటర్లో జ్యోతిరావు పూలే 134వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద

ర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దంపతులు సమాజంలో మహిళలకు విద్యనందించేందుకు చేసిన కృషి ఫలితమే నేడు వారి ఉన్నత స్థితికి కారణమన్నారు. అనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలపై పోరాడిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ కైకమ్మబిక్షాలు, విగ్రహ కమిటీ సభ్యులు పడమటి వెంకటరమణ, జన్ను వీర వెంకటరమణ, ఈడే శ్రీనివాసరావు, గౌస్ బేగ్, కారే కోటేశ్వరరావు, సోమల వరప్రసాద్ , పూలే అభిమానులు పాల్గొన్నారు.

ములకలపల్లి సర్పంచ్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర -ముదినేపల్లి : ముదినేపల్లి మండలం ములకలపల్లి గ్రామ సర్పంచ్ నువ్వుల కోటేశ్వరరావు (56) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయనకు ఇద్దరుపిల్లలు, భార్య ఉన్నారు. సర్పంచ్ మరణ వార్త విన్న మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన సుందరరామయ్య, బొమ్మనంపాడు వైసిపి, టిడిపి నాయకులు

కోటేశ్వరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోతలను వాయిదా వేసుకోవడం మంచిది

విశాలాంధ్ర- పాలకోడేరు : వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు దృష్ట్యా రైతు సోదరులు కోతలను వాయిదా వేసుకోవడం మంచిదని మండల వ్యవసాయ అధికారి వి.నారాయణ రావు రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా 10500 ఎకరాలలో వరి సాగు చేశారని, ఇప్పటివరకు సుమారు ఆరువేల ఎకరాల వరకు కోతలు అయినట్టు ఆయన తెలిపారు.

కోతలు మిషన్ ద్వారా కోయడం వలన తేమశాతం ఎక్కువగా ఉంటుందని అందువలన కోసిన ధాన్యం ఆరడానికి రెండు మూడు రోజులు టైం పడుతున్నందున ఈ రెండు మూడు రోజుల్లో వాయుగుండం ప్రభావం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలపడంతో ఇంకా కోతలు కోయని అన్నదాతలు కోతలు వాయిదా వేసుకోవాలన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కుక్కునూరు : మండలంలోని పేద వర్గాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కూరాకుల బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బెస్తగూడెం సచివాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో 2, పట్టణాల్లో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. పోలవరం ముంపులో లేని భూములకు వ్యవసాయ రుణాలతో పాటు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి రైతులను దళారుల చేతిలో నష్టపోకుండా చూడాలని కోరారు.అనంతరం వినతిపత్రాన్ని సచివాలయ సిబ్బందికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాగరాజు, మహేష్, కంటిపల్లి లక్ష్మీ,వెంకటరమణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు 1 హెక్టారు భూమి పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: భూమి లేని నిరుపేదలకు, కుటుంబానికి ఒక హెక్టారు భూమి పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సిపిఐ సుదీర్ఘకాలం పోరాటం చేసిన ఫలితంగానే గ్రామాల్లో కాలనీలు,ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ప్రజలకు దక్కాయని తెలిపారు. కామవరపుకోట, వీరంపాలెం, ఆడమిల్లి, పాతూరు, బొర్రంపాలెం, వీరభద్రవరం, ఉప్పలపాడు, తదితర గ్రామాల్లో భూస్వాముల కబంధ హస్తాల్లో ఉన్న మిగులు భూములను బినామీ పేర్లతో కొందరు భూస్వాములు దోచుకొని దాచుకున్న అసైన్మెంట్ భూములను వెలికి తీసి పేదలకు పంపిణీ చేశామన్నారు. వేలాది ఎకరాల అటవీ భూములను ఆక్రమించి జీడి తోటలు పెంచి పేదలకు పంచిన ఘనత సిపిఐకి దక్కుతుందన్నారు. అన్యాక్రాంతమైన అసైన్మెంట్ భూములను,వన సంరక్షణ సమితులుగా ఏర్పడిన అటవీ బంజరు భూములను కోనేరు రంగారావు భూ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రతి పేద కుటుంబానికి ఒక హెక్టార్ భూమి ఇచ్చి భూమిపై పేదలకు యాజమాన్య హక్కు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆత్మ విశ్వాసంతో అనుకున్నది సాధించవచ్చు

విశాలాంధ్ర - ఉండి : సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలంటే కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం అని ఉండి మానవత సేవా స్వచ్ఛంద సంస్థ ఉండి మండల మానవత సంస్థ కార్యదర్శి డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. గురువారం ఉండిలో మానవత సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ ఆర్టికల్చర్ అహ్మదాబాద్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ గోడి నిస్సి ఫ్లోరాను సత్కరించారు. ఈ సందర్భంగా రంగరాజు మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ఫ్లోరా అభినందనీయులు అన్నారు. మానవత మండల చైర్మెన్ కొమ్మన నాగబాబు, కో కన్వీనర్ దంగేటి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, మేనత్త శాస్త్రవేత్త డెబోరా మేన మామ రత్నరాజు,ప్రోత్సాహం మరువ లేనిది అన్నారు.చిట్టూరి రత్న రాజు మాట్లాడుతూ పసితనం నుంచి తన మేనకోడలు ఫ్లోరా మెరిట్ స్టూడెంట్గా రాణించింది అన్నారు. గోల్డ్ మెడల్, డాక్టరేట్ సాధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు పెన్మెత్స రంగప్రసాద్ రాజు, గోడి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో అఖిల్‌శ్రీవర్మ విజయం

విశాలాంధ్ర - గణపవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డబుల్స్ బీచ్ వాలీబాల్ పోటీలు బాపట్ల జిల్లా సూర్య లంక సముద్ర తీరంలో ఈనెల 25 తేదీ నుండి 28 వరకు జరిగాయి. రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో గణపవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం. అఖిల్ శ్రీ వర్మ రాష్ట్రస్థాయిలో పాల్గొని డబుల్స్ బీచ్ వాలీబాల్ లో నాలుగవస్థానం సాధించినట్లు హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎం. పద్మావతి గురువారం తెలిపారు. పిడి పద్మావతిని అఖిల్ లను హెచ్ఎం మూర్తి , పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఫీజులు కట్టమని ఒత్తిడి తేవద్దు

విశాలాంధ్ర -భీమవరం: 2024-2025 విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ ను ప్రభుత్వం విద్యా సంస్థలకే నేరుగా విడుదల చేస్తుందని ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించే విద్యార్థులను ఫీజులు కట్టమని కళాశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించినా విద్యార్థుల తల్లితండ్రుల నుంచి బలవంతపు ఫీజుల వసూళ్ళకు పాల్పడినా హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఆటంకం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతులు లేకుండా ప్రైవేట్ క్లినిక్‌లు నిర్వహించరాదు

డాక్టర్ మహేశ్వరరావు

విశాలాంధ్ర- భీమవరం టౌన్ :ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, ల్యాబ్‌లు, ఫిజియోథెరఫీ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ నిబంధనల మేరకు అన్నీ అనుమతులు తీసుకొని ఆన్లైన్ లో నమోదు చేసుకొని వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు పొందాలన్నారు. రెన్యువల్ రిజిస్ట్రేషన్ కొరకు వారి గడువు లోగా నమోదు చేసుకోవాలని, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత, రోగులకు చికిత్స లకు అవసరమైన సదు పాయాలు, త్రాగునీరు, ఆసుపత్రి రికార్డులు, రిజిస్టర్ నిర్వహణ, వివిధ పరీక్షల ఫీజు ధరల పట్టికను అందరికీ కనబడేలా ప్రదర్శించా లన్నారు. నోటిఫైడ్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, కుక్క కాటు, పాము కాటు, వివరాలు నిర్దేశించిన హెచ్. ఐ. ఎం. ఎస్. పోర్టల్ లో తప్పని సరిగా నమోదు చేయాలని ఆరోగ్య జాగ్రత్తలు, సలహాలు ఉండే పోస్టర్ లను ఆసుపత్రులలో ప్రదర్శించాలని అదే విధముగా పౌర రిజిస్ట్రేషన్ వ్యవస్థ సవరణ చట్టం ప్రకారం అన్నీ ప్రైవేట్ ఆసుపత్రులు జననాలు, నిర్జీవ జననాలు, మరణాలను సకాలంలో నమోదు చేయాలని చెప్పారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిం చిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొలిక్కి వచ్చిన స్థల వివాదం

విశాలాంధ్ర-నూజివీడు :మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత కొంతకాలంగా గౌడ సంఘీయులకు, పలువురు గ్రామస్తులకు మధ్య జరుగుతున్న అంకమ్మ తల్లి దేవాలయం స్థల వివాదం కొలిక్కి వచ్చింది. దీనికి సంబంధించి గ్రామ గౌడ సంఘ నాయకులు మడుపల్లి నాగేంద్రరావు తదితరులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1971 సంవత్సరంలో గ్రామానికి చెందిన కేసిన వెంకయ్య గ్రామంలోని గౌడ సంఘానికి ఐదు సెంట్లు స్థలాన్ని స్వచ్ఛందంగా అందించారు. అప్పటి నుండి ఆ స్థలం ఖాళీగా ఉండడంతో స్థలం సరిహద్దు కుటుం బాల వారు ఆ స్థలంమీదుగా రాక పోకలు సాగిస్తున్నారు. తాజాగా గౌడ సంఘీయులు ఆ స్థలంలో అంకమ్మ తల్లి దేవాలయం నిర్మించడానికి సిద్ధ పడ్డారు. దేవాలయ స్థలం నుండి రాకపోకలు సాగిస్తున్న కుటుంబాల వారు అక్కడ దేవా లయం నిర్మాణం కుదరదు అంటూ అడ్డగించడంతో గత కొంతకాలంగా ఈ స్థల విషయంలో వివాదం జరుగుతుంది. గౌడ సంఘీయులు ఈ విషయంపై నూజివీడు ఆర్డిఓ కు ఫిర్యాదు చేయడంతో బుధవారం విచారణకు వచ్చిన నూజివీడు తహసిల్దార్ స్థలం గౌడ సంఘీయులదేనని తేల్చడంతో పాటు సరిహద్దులను చూపించారు. దీంతో గురువారం నూజివీడు రూరల్ పోలీసుల సమక్షంలో గౌడ సంఘీయులు తమ సంఘం స్థలానికి ఫెన్సింగ్ వేసి స్వాధీనం చేసుకున్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన జ్యోతిరావుపూలే

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది, కూటమి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీ కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయిపూలే ద్వారా భారత దేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని ఎంపీ తెలిపారు. సాంఘిక సంస్కరణ ఉద్యమం ద్వారా మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వీర్ల ప్రతాప్,కాట్రు బాలకృష్ణ, మాగంటి హేమసుందర్, ఎంపీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే వర్ధంతి

విశాలాంధ్ర -భీమవరం: మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో భీమవరంలో గురువారం నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అగ్ర వర్ణాల చేతుల్లో వెనుకబడిన కులాలు నలిగిపోతున్న తరుణంలో పూలే ఒక ఆశాజ్యోతిలా వచ్చి అణగారిన వర్గాలను రక్షించారని అన్నారు. కార్యక్రమంలో ఎ.పి.ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారామ ప్రసాద్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గాదిరాజు రంగరాజు, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఎస్ కె చాన్ భాషా, చెరుకువాడ రంగసాయి, సిపిఐ నాయకులు దుర్గాప్రసాద్, పులపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కలిదిండి: గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండలంలోని మట్టగుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని తెలిపారు. సి సి రోడ్ల నిర్మాణ విషయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి పటిష్టమైన రోడ్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోకా తాతయ్య, దున్నా సత్యనారాయణ, తరగల శ్రీను, కోకా భీమయ్య, కోకా ఆదినారాయణ, పిల్లారిశెట్టి ఏసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్, కాంట్రాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం పంచాయతీలోని పుట్రేపు గ్రామంలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచేయాలని కోరుతూ పుట్రేపు గ్రామానికి చెందిన యువకులు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఇకి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే రోడ్డు మార్గంలోనూ, గ్రామంలో రెండు చోట్ల విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిపోవడంతో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయని వారు తెలిపారు. వైర్లు కిందకు వేలాడుతూ ఉండడం వల్ల భారీ వాహనాలు వెళ్ళినపుడు ఏం ప్రమాదం చోటుచేసుకుంటుందోనని వాహనదారులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. ప్రమాదబరితంగా ఉన్న విద్యుత్ వైర్లు సరిచేసి, స్తంభాలు నిలబెట్టి సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాణాల నాగేంద్ర, కట్టూరి నాగరాజు, గుర్రం రాము, కాటిక ఏలియా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీల ఆదాయం కోటి 84లక్షలు



విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వాహణాధి కారి యన్.వి.యస్. యన్.మూర్తి తెలిపిన వివరాలు ప్రకారం గడచిన 17రోజులకు నగదు రూపేణా రూ.1,84,31,118, బంగారం 381గ్రాములు, వెండి 4కేజీల 485గ్రాములు లభించాయన్నారు. వీటితోపాటు పలు విదేశీ కరెన్సీ హుండీల ద్వారా వచ్చాయన్నారు. లెక్కింపులో ఆలయ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక కొరతతో ఇబ్బందులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి గోదావరి ఇసుక కొరత ఉండడంతో, రోడ్డు నిర్మించడానికి పనులు ముందుకు సాగడం లేదని కాంట్రాక్టర్ ఈశ్వర్ తెలిపారు.ఒక్కొక్క టన్నుకి రూ.230 చొప్పున ప్రభుత్వ ధర ఉందని, ఒక్కలారి కి 20 టన్నులు రూ.4230లు అవుతుం దని, లారీ కిరాయి రూ.6వేలు అవుతుందని,రూ.10వేలకు వచ్చే ఇసుక, రూ.14 నుంచి 15 వేల వరకు అమ్ముతున్నారని,అందుచేతన సిసి రహదారులు నిర్మించడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తెలిపారు.ప్రభుత్వం చొరవ చూపి ఇసుకను తక్కువ రేటుతో అందచేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

గణపవరంలో వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - గణపవరం: వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడ దని సరైన వాహన రికార్డులు లేకపోతే అపరాధ రుసుము చెల్లించక తప్పదని గణపవరం ఎస్ఐ ఎ. మణి కుమార్ అన్నారు. గురువారం గణపవరంలో వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహన రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ తమ కూడా తీసుకురావాలని ఆయన అన్నారు. గురువారం 20 వాహనాలకు ఏ విధమైన పత్రాలు లేకపోవడంతో ఫైన్ వేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనానికి యత్నించిన బందిపోటు దొంగల అరెస్టు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరంలోని పలువురు ప్రముఖుల గృహాలలో చోరీ చేసేందుకు ప్రయత్నించిన 9మంది బందిపోటు దొంగలను అదుపులోకి తీసుకున్నామని జిల్లా ఎస్.పి. అద్నాన్ నయీం అస్మి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ జిల్లా, రాజుపూడి గ్రామానికి చెందిన గంపల ఆనందబాబు తను చేస్తున్న ఇంటర్నేషనల్ కార్పొరేషన్ నేచురల్ ప్రోడక్ట్ వ్యాపారంలో నష్టాలు రావడంతో, వ్యాపారం వల్ల లాభం లేదని ఎక్కడైనా ధనవంతుల ఇళ్ళను చూసి వాటిని దోచుకుని విలాసవంతంగా బతకాలనే ఉద్దేశంతో భీమవరం వంశీకృష్ణ నగర్ ఏరియాలో వున్న వేగేశ్న రంగరాజు ఇంటిని ఎంచుకుని గంపల ఆనందబాబు, అతని స్నేహితుడు బత్తిన రవీంద్ర కుమార్‌ను కలిసి ఒక పథకం ప్రకారం ఆ ఇంటిని దోచుకుని, అవసరమైతే ఆ ఇంటిలో ఉన్నవాళ్లను చంపి అయినా దోచుకోవాలని నిర్ణయించుకుని దానికి రవీంద్ర కుమార్ స్నేహితుడైన గోనిపాటి నానికి వారు దొంగతనం చేయాలనుకున్న ఇంటి గురించి చెప్పి వారికి తోడుగా 12 మంది గ్యాంగ్ కలిసి దోచుకోవాలనుకుంటున్న ఇంటిని ఈ నెల 23న భీమవరం వచ్చిరాత్రి ఒంటి గంట సమయంలో సదరు ఇంటికి దొంగతనానికి వెళ్లగా ఆ ఇంటి వాచ్మెన్,ఇంటి ఓనర్ గట్టిగా కేకలు వేసేసరికి అక్కడ నుంచి పారిపోయారని తెలిపారు.ఆరోజు దొంగతనం చేయడం కుదరకపోయేసరికి అదే ఏరియాలో బాగా డబ్బున్న వారి ఇళ్ళలో మరలా దొంగతనం చెయ్యడానికి ఈనెల 27 తేదీన పై వారిలో 9 మంది మరల రెండు కార్లు, రెండు మోటార్ సైకిళ్ల మీద వచ్చి భీమవరంలోని ఎస్ కన్వెన్షన్ పక్కన, అనుమాన స్థితిలో తిరుగుతున్నారని సమాచారంతో భీమవరం రెండవ పట్టణ సీఐ కాళీ చరణ్ తన సిబ్బందితో వెళ్లి ముద్దాయిలు 9 మంది గంపల ఆనందబాబు, బత్తిన రవీంద్ర కుమార్, గోనుపాటి నాని బాబు, దడాల శివ శంకర్, గుంట రత్న కుమార్, దొంతుమల్ల శ్యాం, ఉప్పు కుమార్ రాజు, గంటశాల భవాని శంకర్, నొక్కు నాని బాబు లను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామన్నారు.వీరిలో మరో ముగ్గురు తప్పించుకున్నారని వారిని కూడా త్వరలో అదుపులో తీసుకుంటామన్నారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్.పి. వి. భీమారావు, డి.ఎస్.పి. జై సూర్య,పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : బాల బాలికలు క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో ఏలూరు ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయా లని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షిం చారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యాయ అధ్యక్షులు జల్లా వీరభద్రరావు 83వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా మొదటి కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలు గురువారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి రిటైర్డ్ హెడ్మాస్టర్ జల్లా వీరభద్ర రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించారు. వీరభద్రరావు దంపతులను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ క్రీడల్లో రాణించేందుకు క్రమశిక్షణ, పట్టుదల అంకితభావం, ఉత్తమ పదర్శనా ఎంతో అవసరమన్నారు. ఇవన్నీ ఉంటేనే ప్రతిభావంతులైన క్రీడాకారులుగా భవిష్యత్తులో



బాలిబాలికలు ఎదిగి రాష్ట్రస్థాయిలో ఏలూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే జల్లా వీరభద్రరావుతో తనకున్న అను బంధాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చంటిని అథ్లెటిక్స్ అసోసి యేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్, అక్కిసెట్టి చందు, బౌరోతు బాలాజీ, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం సబ్ డివిజన్, గవరవరం విద్యుత్ ఉపకేంద్ర కార్యాలయం వద్ద సిజిఆర్ఎఫ్/ఏపిఈపిడిసిఎల్ ఆధ్వర్యంలో శు క్రవారం జరిగే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ శాఖ డిఈఈ పీర్ అహ్మద్ ఖాన్ జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులను కోరారు. ఈసందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులున్నా, శుక్రవారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు ఈ వేదిక ద్వారా తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు. ఈసమావేశానికి సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్.మసిల మణి, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

పోస్టర్ పెయింటింగ్ పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1న ప్రతీ సంవత్స రం ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం 9,10, ఇంటర్ తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు "హెచ్. ఐ. వి/ఎయిడ్స్ అంశంపై" పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 81 మంది విద్యార్థులు వివిధ స్కూల్, కాలేజీల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ఎం.నాగేశ్వర రావు, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టీబీ అధికారి మాట్లాడుతూ యువత హెచ్.ఐ.వి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పోటీలలో ఉత్సా హంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి. బాలాజి, జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ యస్. విజయలక్ష్మి, ఎన్.జి.ఒ. సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి

విశాలాంధ్ర-మండవల్లి: భారతదేశంలో అక్షర జ్యోతి వెలిగిం చిన జ్ఞాన జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియే షన్ మండవల్లి అధ్యక్షుడు కొరపాటి శాంతరాజు, సామాజిక కార్యకర్త, గౌరవ అధ్యక్షుడు ఎల్.ఎస్. భాస్కరరావు, గోరింక గాంధీ అన్నారు. మండల కేంద్రంలోని మండవల్లి సెంటర్లోని బాబా సా హెబ్ అంబేద్కర్ విగ్రహంవద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి వారి ఆధ్వర్యంలో గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆరోజుల్లో ఉన్న కులవివక్ష, మతోన్మాదంపై తిరుగుబాటు చేసిన విప్లవ యోధుడు పూలే అన్నారు. కుల వ్యవస్థ,స్త్రీల అణిచివేత వంటి సామాజిక అన్యాయాలను ఎదిరించిన ధీరులన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రవి వరప్రసాద్, గ్రామ ప్రముఖుడు మెండా సురేష్ బాబు, రాజేష్, దాకరపు వినోద్ కుమార్, పట్టిప్రోలు సుధీర్, పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సా శిబిరం

విశాలాంధ్ర - కైకలూరు : మండలంలోని రాచపట్నం గ్రామంలో పశు సంవర్ధక శాఖ,పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా గర్భ కోశవ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించి 62 పశువులకు కైకలూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పఠాన్ ముస్తఫా ఖాన్ ఆధ్వర్యంలో పరీక్షలు జరిపి మందులను ఉచితంగా అందించి వైద్యం చేశారు. ఈ సందర్భంగా పశుగణాభివృద్ధి సంస్థ గన్నవరం కార్యనిర్వాహణాధికారి డాక్టర్ శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యమును ఉపయోగించుకొని పెయ్యదూడలను పొంది తద్వారా పాడి ఉత్పత్తిని పెంచుకొని ఆర్థికంగా లబ్ది పొందాలని కోరారు. ఒక్కొక్క లింగ నిర్ధారిత వీర్యనాళిక ఖరీదు రూ. 1350లని, అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.850 పోగా రైతు లబ్ధిదారుని వాటాగా రూ. 500 చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. డాక్టర్ గంగవరపు రామకృష్ణ పశువులకు గర్భకోశ పరీక్షలు జరిపి వైద్యం చేసారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దూడ,పాడి పశువులకు సరైన పోషణ ఇవ్వాలని, 3 నెలల దూడల స్థాయి నుండి గర్భం ఎదుగుదల ప్రారంభమవుతుంది కాబట్టి దూడల యాజమాన్యం, పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కైకలూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.పఠాన్ ముస్తఫా ఖాన్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మొత్తం 21వ పశుగణన జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రహర్ష ధన శ్యామ్, ఎ. లోకేష్, రాచపట్నం పశు సంవర్ధక సహాయకులు, ఇతర పశు సంవర్ధక శాఖ సిబ్బంది హాజరయ్యారు.

సెపక్ తక్రా పోటీలకు లాస్య ఎంపిక

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం రామన్న పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి ఎం లాస్య జాతీ యస్థాయిసెపక్‌తక్రా పోటీలకు ఎంపికైంది. రామన్నపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యా యుడు పేరం రవీంద్ర మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో నంద్యాల జిల్లా నందికొట్కూరులో రాష్ట్రస్థాయి బాలురు బాలికల సపక్ తక్రాపోటీలు జరి గాయి. ఈ పోటీలలో బాలురు ప్రథమ స్థానం, బాలికలు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. రామన్నపాలెం విద్యార్థి మంచిలి లాస్య జాతీయ స్థాయి సపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలలో తూర్పు గోదావరి జిల్లా నుండి దేవరపల్లి మండలం రామన్నపాలెం విద్యార్థులు వై అంతోని, ఎం అనిత, వై లాస్య, ఎం తేజశ్రీ, కే సుభాషిని నందికొట్కూరులో రాష్ట్రస్థాయి సపక్తక్రా పోటీలలో పాల్గొన్నట్టు తెలిపారు.

అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న లారీలు సీజ్

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో అక్రమంగా మట్టి, ఇసుక రవాణా చేస్తున్న లారీలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ఏ విధమైన అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఒక మట్టి లారీ, ఒక ఇసుక ట్రాక్టర్‌ను గురువారం పట్టుకొని కేసు నమోదు చేసి రెవెన్యూ కార్యాలయానికి తరలించామని అన్నారు. దీనిపై స్థానిక మేజిస్ట్రేట్ తహసిల్దార్ శ్రీనివాస్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

విద్యార్థులు చదువే లక్ష్యంగా ఉండాలి : డీఈఓ

విశాలాంధ్ర - కడియం : ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని, రానున్న ఈ నాలుగు నెలల కాలం చదువే మీ లక్ష్యం గా ఉండాలని, పదో తరగతిలో మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు అన్నారు. కడియం మండలం దుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షిక తనిఖీల్లో భాగంగా తరగతులను పర్యవేక్షించి విద్యార్థుల రాత పుస్తకాలు ఉపాధ్యాయులు పనితీరును పరిశీలించారు. ఉపాధ్యాయులు సీ, డి గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూరు శాతం ఫలితాలు సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - గోపాలపురం : ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అజయ్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీన జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్ల పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రం 74 మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. మండల పరిధిలో 54 మంది టీచర్స్ తమ ఓటు హక్కును విని యోగించుకుంటున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం రెండవ అంతస్తులో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

డీఈఎఫ్ ద్రావణంతో కాలుష్య నియంత్రణ : ఎమ్మెల్యే మద్దిపాటి

విశాలాంధ్ర-దేవరపల్లి: కాలుష్య నియంత్రణ కోసం వాహనదారులు డిఈఎఫ్ ద్రావణాన్ని ఉపయోగించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో గోపాలపురం రోడ్డులో గురువారం డిఈఎఫ్ ద్రావణ ఫిల్లింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ వాహనాల నుండి విలువడే నైట్రోజన్ ఆక్సైడ్ వలన వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని దీనిని నివారించడానికి వాహనదారులు ఈ ద్రావణాన్ని ఉపయోగించటం వలన నైట్రోజన్ ఆక్సిడెంట్ అనే విషయం వాటర్ పేపర్ నైట్రోజన్‌గా విడిపోయి కాలుష్యం చాలావరకు తగ్గిస్తుందని

అన్నారు. ఫీల్డింగ్ స్టేషన్ నిర్వాహకుడు ఎలమాటి సుధీర్ బాబు బెల్లంకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఈ ఫీలింగ్ స్టేషన్లో 15 వరకు స్థాపించామని మరో ఐదు స్టేషన్లో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ఫీలింగ్ స్టేషన్లో బి ఎస్ సిక్స్ బిఎస్ఓ 4 వాహనాలకు 100 లీటర్లకు డీజిల్ వాడితే నాలుగు నుండి ఆరు లీటర్ల వరకు ఈ ద్రావణం వాడాలని తెలిపారు. లీటరు 40 రూపాయలు ఖరీదు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి డి సువర్ణ రాజు, టీడీపీ నేతలు సుంకర దుర్గారావు, జేష్ట శ్రీధర్ , వడ్లమూడి రమేష్ నూతంగి దొరబాబు, బంధపురం సర్పంచ్ కాట్రగడ్డ గాంధీ, కాంగ్రెస్ నాయకులు కాకర్ల శ్రీహరిబాబు, ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహకులు ఎలమాటి సుధీర్ , బాబు బెల్లంకొండ శ్రీనివాస్ వెంకట్ నవీన్ పాల్గొన్నారు.

మహిళా విద్యకు మార్గదర్శకుడు జ్యోతీరావు పూలే

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులని జ్యోతీరావు పూలే అని జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, డిఆర్ఓ సీతారామమూర్తి తో కలసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతీరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడని, తన జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్య రమేష్,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమానత్వం సాధ్యం

విశాలాంధ్ర - రంగంపేట : విద్యతోనే మానవుల మధ్య సమానత్వం సాధ్యమవుతుందని నమ్మిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సత్తి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీలు కొండేటి భీమేష్, బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం పెండ్యాల గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కూటమి నాయకులు అందజేశారు. అనుకోని సంఘటన కారణంగా నష్టపోయిన కుటుంబాలను రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందు ల దుర్గేష్ పరివేక్షణలో ఆర్థికంగా ఆదుకునేందుకు కూటమి నాయకులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చేకూరి వెంకటరామరాజు(జమిందార్) ఎంపీటీసీ వాకా శ్రీనివాస్ (ఇంద్ర) జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపకుడు జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - కొవ్వూరు : సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసినటువంటి మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ ఇంటికే పరిమితమైన మహిళలకు విద్య నందించాలని సంకల్పంతో తన ఇంటిని విద్యాలయంగా మార్చిన మహెూన్నతుడు జ్యోతిరావు పూలే అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్లు భక్తి నాగరాజు,మద్దిపట్ల సాయి గీత, చాగల్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లింపుల దుర్గా మల్లేశ్వరరావు, గంట్రోతు సురేంద్ర, ఉప్పులూరి సూరిబాబు, చొప్ప అప్పలనాయుడు, దేవగు ప్తాపు లక్ష్మణరావు, గంధం సాయి, గుబతాల సురేష్ మద్దిపట్ల దొరబాబు, మెరుపు వీర్రాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని కొండ గుంటూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తరగతి పుస్తకాలు మరియు కిట్లు మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణికుమార్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుమారుడు పెంటగట్ల పవన్ కళ్యాణ్ మూడవ జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్,స్కేల్, రబ్బర్లు, ప్యాడ్ స్కూల్ కిట్స్ పంపిణీ చేశామన్నారు. అలాగే స్థానిక అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు, కనికలు, స్కూల్ కిట్స్ ,అందజేశామని తెలిపారు. దీనిలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యర్లగడ్డ నరేష్, గిరజాల శ్రీనివాస్, పెంటగట్ల అజాయ్ ,వీధి అమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం కుటుంబంలో భాగస్వాములం అవుదాం : డా చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెం హైస్కూల్ రోడ్డు లో తెలుగుదేశం సీనియర్ నాయకులు కొప్పిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీర్చే విషయాల్లో ముందుంటుందని తెలిపారు. ఈ సభ్యత్వం రెండు సంవత్సరాలకు వంద రూపాయలు చెల్లించినట్లయితే సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి ప్రమాద బీమా రూ.2లక్షల నుండి 5లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశరావు, టేకుమూడి ప్రసాద్, కాదాప్రసాద్, ఇంద్రపాలెం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్త పూలే

విశాలాంధ్ర - జగ్గంపేట : మహిళల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గణేష్ రాజా అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గణేష్ రాజా మాట్లాడుతూ పూలే భారతదేశ ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్య బోధకుడు అని కొనియాడారు. వితంతువులు, మహిళల పట్ల ఆయన ఎనలేని సేవలు అందించారని, పూలే ఆయన భార్య సావిత్రి బాయి పూలే కలిసి భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాలను వితంతువులకు, మహిళలకు భవనాన్ని నిర్మించారన్నారు. అదేవిధంగా గడిచిన ఐదు సంవత్సరాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, విద్య పట్ల, మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రం మహాలక్ష్మి, వైసిపి నాయకులు కాపవరపు వర ప్రసాద్, గాది కృష్ణ, అడబాల నాగు, గిడియాల పెద్దకాపు, సాపిరెడ్డి సత్తిబాబు, పల్లపాటి రాజు, పైలా చైతన్య, పైలా నానాజీ పాల్గొన్నారు.

జీడి పిక్కల కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు మూసివేసిన ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని కోరుతూ గురువారం శాష్టాంగ నమస్కారాలతో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఫ్యాక్టరీని నమ్ముకుని పని చేస్తున్న 409 మంది కార్మికులు ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల ఉపాధి కోల్పోయారన్నారు. ఎక్కడికి పోవాలో పాలుపోక కార్మికులు ఫ్యాక్టరీ ముందే 13 రోజులుగా అనేక విధాలుగా ఆందోళనలు చేపడుతున్న యాజమాన్యం, ప్రభుత్వం గానీ కనీస చర్యలు చేపట్టక పోవడం దుర దృష్టకరమన్నారు. ఆందోళన చేస్తున్న కార్మికులను సిఐటియు గొల్లప్రోలు మండల కార్యదర్శి సందేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, కె చక్రధర్, ఎం చంటి, సిహెచ్ గోవింద్, ఎస్ విజయలక్ష్మి, టి దేవి, బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో కార్మికులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : రోడ్డు ఆక్సిడెంట్లు తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో కాకినాడ ట్రాఫిక్ 1, 2 ఇన్స్పెక్టర్లు యన్ రమేష్, డి రామారావు, టిఎస్ఐ వెంకట రత్నం తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక వెంకట నగర్, రామ్ కోస వద్ద ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులకు, ట్రాఫిక్ నియమ నిబంధనలపై, హెల్మెట్ వాడకం పై, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్నా సైబర్ నేరాలు, 1930 కాల్స్ ఉపయోగాలు గురించి (ఆన్ లైన్ మోసాలు, పేక్‌లోన్ మోసాలు, ఆన్లైన్‌లో జాబ్స్ వర్క్స్, డిజిటల్ అరెస్ట్) "112 కాల్" ఉపయోగాలు గురించి వీడియో రూపములో విద్యార్థిని, విద్యార్థులకు తెలియచేసారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబసభ్యులకు , తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీల హక్కుల ప్రదాత జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - కరప :మండలంలో విహెచ్పిలో జ్యోతిబాపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ స్త్రీల హక్కుల ప్రదాత, స్త్రీలకు విద్యను అందించిన మూలపురుషుడు, అంటరానితనాన్ని కుల నిర్మూలనకు పాటుపడిన మహాత్ముడు జ్యోతిరావు పూలేని శ్రీలక్ష్మి పేర్కొన్నారు.

దళిత సేన ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే 134వ వర్ధంతి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం నియోజకవర్గం స్థానిక భూపయ్య అగ్రహారంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దళిత సేన అధ్యక్షుడు దేవిడ్ అంబేద్కర్ మాట్లాడుతూ విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతీరావు పూలే స్మరించుకుంటూ, అతను బ్రాహ్మణ గ్రంథాలు, పురాణాలపై దాడి చేశాడు, అర్చకత్వం, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. శూద్రులు, అతిశూద్రులు మహిళల విముక్తి కోసం ఒక సామాజిక ఉద్యమాన్ని ప్రారంభించాడు. మతం, కులంతో సంబంధం లేకుండా అందరికీ సమానత్వ హక్కు కోసం పోరాడాలని నిర్ణయించు కున్నారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి హరీష్, సాపె రమేష్, తానంకి వసంత కుమార్, మాకే భవాని ప్రసాద్, కమిడి సామ్యూల్, రాజేష్ , బాబీ పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో పని దినాలను వినియోగించుకోవాలి

డ్వామా పిడి వెంకటలక్ష్మి

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి గురువారం ఉపాధి పనులను పరిశీలిం చారు. గండేపల్లి మండలంలో జరుగుతున్న ఉపాధి పనులు, కన్వర్జేన్సీ శాఖ ద్వారా చేపట్టిన పశువులకు షెడ్ల నిర్మాణము, సిసి రోడ్లు కం డ్రైన్ నిర్మాణ పనులు పర్యవేక్షించి గండేపల్లి గ్రామము పంటకాలువ పూడిక తీతపని వేతన దారులును 300 రూపా యలు వేతనం వచ్చేలా కొలతల ప్రకారం పనిచేయాలని, వారికి కేటాయించిన పనిదినాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలియజేశారు. దీనికి అనుగుణంగా పనులు సిద్ధపరుచుకోవాలని సిబ్బందికి సూచించారు. పశువుల షెడ్ల నిర్మాణంలోనూ, సిసి రోడ్ల నిర్మాణ పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలను పాటి స్తూ త్వరితగతిన పూర్తిచేయాలని వెండార్స్‌కు సూచించారు. ఈ కార్య క్రమంలో ఏపీఓ ఆర్ గంగాభవాని, ఈసి పి రమేష్, సాంకేతి సహాయకులు శ్రీనుబాబు, శ్రీను, ఇంజనీరింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఆదిత్యలో "ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్"

విశాలాంధ్ర - అమలాపురం : ప్రతి విద్యార్థికి వారి తల్లిదండ్రులు మంచి భవిష్యత్తుకు రూపకల్పన చేయాలని డా మాకిన సతీష్ చెప్పారు. అది విద్యార్థుల తల్లిదండ్రుల చేతులలోనే ఉంటుందని తెలియజేసారు. స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువులో ప్రముఖ కార్పొరేట్ అకడమిక్ ట్రైనర్, సైక్రియాలజిస్ట్ డా మాకిన సతీష్‌తో తల్లిదండ్రులకు, మరియు విద్యార్థినీ, విద్యార్థులకు గత మూడు రోజులుగా ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా మాకిన సతీష్ తల్లిదండ్రులు పిల్లలను పెంచడంలో ఎదుర్కొంటున్న పలురకాల సవాళ్ళను ఎలా పరిష్కరించుకోవలనే విషయాలపై తల్లిదండ్రులకు క్షుణ్ణంగా మనసుకు హత్తుకొనే విధంగా వివరించారు. ప్రముఖ సైక్రియాలజిస్ట్ మాకిన సతీష్ సెమినార్ ప్రతీ విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకొని దీన్ని ప్రతి ఒక్కరు పాటించగలిగితే సమాజంలో మంచి లక్ష్యాలున్న పౌరులుగా చూడవచ్చని పలు వురు విద్యార్థుల తల్లిదండ్రులు జరిగిన ముగింపు సభలో తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లి దండ్రులు మంచి సెమినార్‌ను నిర్వహించిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా ఎన్ శేషారెడ్డికి, డైరెక్టర్ ఎన్ శృతిరెడ్డికి, ఆదిత్య విద్యా సంస్థల అకాడమిక్ కోఆర్డినేటర్ వి రాజేష్‌కి , సతీష్‌కి తల్లి దండ్రులందరు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం కామనగరువు బ్రాంచ్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ అధ్యక్షతన వహించగా, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ, గొల్లగూడెం బ్రాంచ్ ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మరియు గణితావధాని సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న ప్రతీ తల్లిదండ్రులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా ఎన్ శేషారెడ్డి, మరియు డైరెక్టర్ ఎన్ శృతిరెడ్డి, ఆదిత్య సంస్థల అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేష్, ఆదిత్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు తల్లిదండ్రులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత : కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : ఈవీఎం, వీవీ ప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకి నాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్, రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వి జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. 5/2020, O.S. 654/2015

Between:

Nalla Lokesh, S/o. Sanjeeva Rao, Hindu, 38 years, Business, R/o. D.No. 30-3-3, Kommisetti vari Street, Near Jandapanja Road, Rajahmundry, East Godavari District, JCJ Rajahmundry ...*DHr*

AND

Datti Aruna Kumari, W/o. late Rama Krishna, Hindu, 48 years, Business, R/o. D.No. 44-13-67/1, Peddaveedhi, Annapurnamma peta, Rajahmundry, East Godavari District, JCJ Rajahmundry. ...*JDr*

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **దీ. 13-12-2024వ** తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

East Godavari District, Rajanagaram Sub Registrar, Pallakadiyam Gram Panchayat, Kanavaram Village, zeriotу Dry in RS No 696/3, in an extent of Ac 4.50 cents in RS No 695/1 an extent of Ac 0.58 cents total two extent Ac 5.08 cents and other lands divided into house plots under Regional Deputy Director of Town and country Planning, Rajamahendravaram, approved plan C No. 1686/2010/R1 S.No. 25/2011/R, under VVR Housing India Private Limited, Rajamahendravarm constructed the building under the name and style of Rajahmundry Township Phase-2 layout plot No. 50 in an extent of 146.66 square yards bounded by:

EAST: Plot No. 35 - 24.0 feet.
SOUTH: VVR Land - 55.0 feet.
WEST: 33 feet width road - 24.0 feet.
NORTH: Remaining part in this plot - 55.0 feet.

Within the above boundaries in an extent of 146.66 square yards with all usual and easement rights

DHr విలువ: రూ. 14,39,891/-
అమీనా విలువ: రూ. 6,13,200/-
మార్కెట్ విలువ: రూ. 2,19,990/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
దోకల శ్రీనివాసరావు, అడ్వకేట్
రాజమండ్రి దానవాయిపేట, రాజమండ్రి
28-11-2024 సెల్: 9948019577

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

12 మందికి జరిమానా

విశాలాంధ్ర - జగ్గంపేట : సర్కిల్ పరిధిలో వివిధ ప్రదేశాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 12 మందికి జరిమానా విధించినట్లు జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై గురువారం కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పర చగా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున 12 మందికి లక్షా ఇరవై వేలు జరిమానా విధిం చారన్నారు. పబ్లిక్ ప్లేస్‌లో తాగినా, తాగి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలకు సం బంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో గురువారం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ప్రదర్శించారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్‌ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఎంపీడీవో ఎం ఎస్ఎంఈ సూక్ష్మ, చిన్న తరహా, మధ్యస్థ పరిశ్రమలు సర్వేపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్బీఐ ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏముంటే అది ప్రాతిపదిక"పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1. శ్రీ శ్రీకాంత్ మెరిపె తండ్రి గంగరాజు మెరిపె, 2. శ్రీమతి మెరిపే సుశీల, మరణించారు, భర్త లేటు మెరిపె గంగ రాజు, 3. శ్రీ సిద్ధార్థ మెరిపె తండ్రి గంగరాజు మెరిపె, 4. శ్రీమతి దివ్య సాగరి మెరిపె భర్త శ్రీకాంత్ మెరిపె, ఆర్/ఓ. డి.నం.7-1, ఎండిఓ ఆఫీస్ దగ్గర, సామిశ్రగూడెం, నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా, ఏపీ-534301. రుణఖాతా సంఖ్య: **AP/RAJ/AMLP/A000000044 & AP/RAJ/THRD/A000000644**	15.04.2024 & రూ. 41,91,368	మొత్తం బకాయి 05-09-2024 నాటికి రూ.46,64,336	16-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.42,74,864 ఇఎండి మొత్తం: రూ.4,27,486	06-12-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 14-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 16-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: పార్ట్ -1 ఆస్తి యొక్క వివరణ : ఈ కింది సరిహద్దుల్లో 01-12-1995 తేదీ నాటి రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ ప్రకారం డాక్యుమెంట్ నం. 3470/1995. పశ్చిమగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్-రిజిస్ట్రీ, నిడదవోలు శివారు పల్లె, సెమిశ్రీగూడెం పంచాయతీ ప్రాంతానికి చెందినది, సామిశ్రీగూడెం గ్రామం, డోర్ నెం.7-1కి సమీపంలో, 274 చదరపు గజాలతో కూడిన ఖాళీ స్థలం =224.8.10 చదరపు మీటర్లు. సరిహద్దులు:-తూర్పు: సామిశ్రీగూడెం సమితి కార్యాలయం కాంపౌండ్ గోడ-59.5 అడుగులు, పశ్చిమం: పాసేజ్ వే-59.5 అడుగులు, ఉత్తరం: ముప్పిడి నాగన్నకు చెందిన స్థలంతో పాటు గడితో కూడిన ఇల్లు-40 అడుగులు, దక్షిణం: 1వ సెటిలర్‌కు చెందిన స్థలం -43. అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులలో రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డాక్యుమెంట్ ప్రకారం డాక్యుమెంట్ నం.3432/1995 ద్వారా అన్ని అనుభవ హక్కులు మొదలైనవాటితో పాటు 274 గజాల తో కూడిన ఖాళీ స్థలం. ఈ కింది సరిహద్దుల పరిధిలో పశ్చిమగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్-రిజిస్ట్రీ, నిడదవోలు శివారు సెమిశ్రీగూడెం పంచాయతీ పరిధి, సెమిశ్రీగూడెం గ్రామం, జిరాయితీ మెరక, పట్టా నెం. 94లో, సర్వే నెం. 759, రివిజన్ సర్వే నెం.483, ఎసి87.45 సెంట్ల భూమిలో నైరుతి పక్కన గల ఎసి. 0.39 సెంట్లు, ఇందులో 0.03 సెంట్లు = 145 చదరపు గజాలకు సమానం= 121 చదరపు మీటర్లకు సమానంగా ఉన్న ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: సామిశ్రీగూడెం సమితి కార్యాలయం కాంపౌండ్ గోడ-30.04 అడుగులు, పశ్చిమం: పాసేజ్ వే-30.04 అడుగులు, ఉత్తరం: ఖాళీ స్థలం రెండవ సెటిలర్‌కి చెందినది-43.0 అడుగులు, దక్షిణం: రాజవీధి-43.0 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులలో అన్ని సాధారణ మరియు అనుభవ హక్కులు మొదలైనవాటితో ఎసి 0.03 సెంట్లు = 145 చదరపు గజాలు కలిగిన ఖాళీ స్థలం.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJAMLPA44, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
2.	1. శ్రీ ప్రసన్నకుమార్ మెరిపె 2. శ్రీ భాస్కరరావు మెరిపె ఆర్/ఓ. డి.నం: 4-23, అరుంధతి కాలనీ, కొమరాజు లంక, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా, ఏపి-533238 రుణఖాతా సంఖ్య: **-AP/RAJ/AMLP/A000000007 & AP/RAJ/THRD/A000000660**	15-04-2024 & రూ. 16,75,287	మొత్తం బకాయి 26-11-2024 నాటికి రూ. 16,60,620.	16-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.9,04,160 ఇఎండి మొత్తం: రూ. 4,90,416.	20-12-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 30-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 31-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: 14.08.2022 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం, డాక్.నం. 1129/2002 ద్వారా ఆమోదించబడిన ప్లాన్ మరియు టెక్స్ రశీదుతో పాటు తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం సబ్-రిజిస్ట్రీ, రావులపాలెం మండలం, కొమరాజులంక గ్రామపంచాయతీ పోరులో, కొమరాజులంక గ్రామం, 4వ వార్డు నివాస ప్రాంతం సర్వే నెం. 53/6లోని, ఎసి. 0.16 సెంట్ల పూర్తి జిరాయితీ మెట్ట. దాని దక్షిణ భాగంలో ఐటెమ్ నెం.1- 529.03 చదరపు గజాల విస్తీర్ణం. తూర్పు: యార్లగడ్డ గంగయ్య స్థలం - 73.3 అడుగులు, పశ్చిమం: ద్వారంపూడి సత్తి రెడ్డి మరియు ఇతరుల భూమి - 73.3 అడుగులు, ఉత్తరం: భాగం మరియు ఐటెమ్ నం.2లో మెరిపె సారమ్మకు అనుకూలంగా సెటిల్ చేసిన స్థలం -42.0 అడుగులు, దక్షిణం: ద్వారంపూడి సత్తి రెడ్డి మరియు ఇతరుల భూమి- 65.0 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 529.03 చదరపు గజాలు = 442.3222 చదరపు మీటర్ల స్థలం. ఐటెమ్ నం.2 - ఉత్తర సరిహద్దుకు ఆనుకొని ఉన్న ఐటెమ్ నం.1 తూర్పు వైపు 28.5 చదరపు గజాల ఉమ్మడి మార్గంలో. తూర్పు: అంగర సత్తెయ్య స్థలం - 42.9 అడుగులు, పశ్చిమం: మెరిపె సారమ్మకు సెటిల్ చేసిన స్థలం కొంత భాగం మరియు ఐటమ్ నెం.1 - 42.9 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు - 6.0 అడుగులు, దక్షిణం: ఐటమ్ నెం. 1-6.0 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులలో 28.5 చదరపు గజాల విస్తీర్ణంలో అవిభాజ్య మరియు అనిర్దిష్ట సగభాగం 14.25 చదరపు గజాలు = 11.91 చదరపు మీటర్ల యొక్క ఉమ్మడి దారి. ఐటెమ్ నంబర్ 1 మరియు 2 543.28 చదరపు గజాల స్థలాన్ని కలిగి ఉంటుంది, దీనిలో ఐటెమ్ నంబర్ 1 ఐటెమ్ నంబర్ 2పై ప్రత్యేక హక్కు మరియు ఉమ్మడి హక్కును కలిగి ఉంది, డోర్ నంబర్ 4-40తో పాటు అన్ని సాధారణ మరియు సాధారణ హక్కులు మొదలైనవి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJAMLPA007 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
3.	1. శ్రీ సూర్య ప్రకాశం వామిసెట్టి, తండ్రి చంద్రయ్య 2. శ్రీమతి భాగ్యలక్ష్మి వామిసెట్టి, భర్త సూర్య ప్రకాశం, 3. శ్రీ నాగబాబు వామిసెట్టి, తండ్రి సూర్య ప్రకాశం, 4. శ్రీ అంజనేయులు వామిసెట్టి, తండ్రి సూర్య ప్రకాశం, డి.నం: 2-127, పుట్లగట్లగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, దేవులపల్లె, పశ్చిమ గోదావరి, ఎ.పి., 534451. రుణఖాతా సంఖ్య: **AP/VWD/BENZ/A000000189**	20-06-2024 & రూ.18,82,280.	మొత్తం బకాయి 20-11-2024 నాటికి రూ. 21,50,934.	22-10-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.35,67,520 ఇఎండి మొత్తం: రూ. 3,56,752	20-12-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 30-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 31-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం సబ్ రిజిస్ట్రార్ పరిధి, పశ్చిమగోదావరిజిల్లా జంగారెడ్డిగూడెం మండలం, పుట్లగట్లగూడెం గ్రామ పంచాయతీ, గుర్వాయ్ గూడెం గ్రామం యొక్క అసెస్‌మెంట్ నం. 329, డి.నం.4-29, ఆర్.ఎస్.నం: 174/3సి వద్ద ఉన్న 392 చదరపు గజాలు లేదా 329 చదరపు మీటర్ల విస్తీర్ణపు ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్డు, పడమర: పంటకాలువ, ఉత్తరం: వి.తమ్మారావు ఆస్తి, దక్షిణం: చల్లారి సత్తయ్య ఆస్తి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPVWDBENZA189, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
4.	1. శ్రీమతి దుర్గా తల్లంశెట్టి, 2. శ్రీ కామేశ్వరరావు తల్లం శెట్టి, ఆర్/ఓ. డి.నం: 5-55, రామాలయం వీధి, చీపురుగూడెం గ్రామం, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి-534176. రుణఖాతా సంఖ్య: **AP/RAJ/THRD/A000000439**	16-02-2024 & రూ.7,81,944/-	మొత్తం బకాయి 21-11-2024 నాటికి రూ.8,91,870/-	21-10-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.16,68,438 ఇఎండి మొత్తం: రూ.1,66.843/-	10-12-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 19-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 20-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: పశ్చిమగోదావరి జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ పరిధి, అనకాపల్లి మండలం, చీపురుగూడెం గ్రామ పంచాయతీలో ఉన్న ఆర్.ఎస్. నం.218-5లో 242 చదరపు గజాలవిస్తీర్ణంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో నిర్మించిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: కానూరి సూర్యారావుకు చెందిన ఇల్లు, పడమర: తల్లంశెట్టి గంగారావుకు చెందిన ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: తల్లంశెట్టి పాపాయమ్మకు చెందిన ఇల్లు.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJTHRDA439 , ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు: 1. ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏదైతో ఉందో అది & రికోర్స్ బేసిస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా, ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించమని కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్‌క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలని, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. 4. వేలం/బిడ్డింగ్ **https://www.bankeauctions.com** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ **M/sC1 IndiaPrivate Limited**, వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నం. 7291981124, 25 26), సహాయ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ వినోద్ చౌహాన్, మొబైల్: 9813887931. ఇ-మెయిల్: delhi@c1india.com ను సంప్రదించవచ్చును. 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా **https://www.bankeauctions.com** లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడీ,పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రీఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి)ని డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్/నెఫ్ట్/ఆర్టీజీఎస్ ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట 19-12-2024 వరకు లేదా అంతకు ముందుగా చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం (**https://www.bankeauctions.com** లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ రీజినల్ ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ మెయిన్‌రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు 19-12-2024 సాయంత్రం 05:00 గంటల వరకు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై "పైన పేర్కొన్నట్లుగా ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలో ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను. 10. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ **M/SC1India Pvt Ltd** కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండిని చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. 11. అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేసే ప్రతిసారి ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12.ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా. విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-520008 మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14.విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్టీజీఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండీతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది.16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. 17.విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండి సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1% టిడీఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఆపై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అథరైజ్డ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తదుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ ఎం.రామకృష్ణమూర్తి (సీపీఎల్), మొబైల్ నం: 9515154512 సంప్రదించవచ్చును. 25. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రకటన 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

తేదీ: 29-11-2024, ప్రదేశము: విజయవాడ **సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రత్యేక సూచనలు/జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని బిడ్డర్లు వారి సొంత శ్రద్ధతో నివారించుకోవాలి. బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వంటివి ఉన్నట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఇంకా ఏమైనా చేసుకోవాలని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

పర్యాటక కేంద్రంగా నిడదవోలు అభివృద్ధి

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్రంతో పాటు నిడదవోలు నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గోదావరి పుష్కరాలు పురస్కరించుకుని అందమైన నిడదవోలుకు పర్యాటక సొగసును అద్ది అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది తనదైన ముద్ర వేయాలని మంత్రి కందుల దుర్గేష్ భావిస్తున్నారు. ఒక వైపు రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా మారుస్తూ మరోవైపు తనను ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన నిడదవోలు నియోజకవర్గ ప్రజల కోసం జీవితాంతం గుర్తుండేలా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ కోట సత్తెమ్మ దేవాలయం, విజ్జేశ్వరం నుండి నిడదవోలు వరకు రహదారి వెంబడి ఉన్న గోదావరి కాలువ, చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జి, కడియంలోని నర్సరీ ప్రాంతాలను సర్క్యూట్గా కలుపుతూ అభివృద్ధి పరిచే ఆలోచన చేస్తున్నారు. నిడదవోలు కేంద్రంగా టెంపుల్, ఎకో, కెనాల్ టూరిజం అభివృద్ధి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు.విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖద్వారం, ఎత్తైన రాజగోపురంతో నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తెమ్మ దేవాలయాన్ని టెంపుల్ టూరిజంలో భాగంగా అభివృద్ధి చేసేందుకు మంత్రి కందుల దుర్గేష్ చర్యలు తీసుకుంటున్నారు. త్రిశక్తి స్వరూపిణి కోట సత్తెమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. విజ్జేశ్వరం గుండా గోదావరి నుండి వచ్చే ప్రధాన కాలువను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది అందమైన టూరిజం స్పాట్గా చేసేందుకు మంత్రి దుర్గేష్ నిర్ణయించారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన రాజమహేంద్రవరం హేవలాక్ బ్రిడ్జి అభివృద్ధి ఎన్నో ఏళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైన దానిని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకు న్నారు. ఈ ప్రణాళికలకు రూపం వస్తే నిడదవోలు నిర్మాణకర్తగా కీర్తిగాంచుతారనడంలో అతిశయోక్తి లేదు.

మంత్రి రవీంద్రను కలిసిన జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర మైన్స్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను సేవారత్న, విద్యార్థి, ఉపాధ్యాయ జేఏసీ రాష్ట్ర నాయకులు కరాటం ప్రవీణ్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బెల్ట్ షాపులు నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుమాల ఏడుకొండలు, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే మనోహర్, రేలంగి వరప్రసాద్, చౌడే జాన్ పాల్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓడలరేవులో అత్యధిక సభ్యత్వాలు

విశాలాంధ్ర - అల్లవరం : టీడీపీ సభ్యత్వంలో అల్లవరం మండలంలో ఓడలరేవు గ్రామం సుమారుగా 1100 సభ్యత్వాలతో ముందు జంలో దూసుకుపోతోంది. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు విష్ణుమూర్తి, అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఓడలరేవు గ్రామంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం జోరుమీద సాగుతుంది. సభ్యత్వాలు టిడిపి కార్యకర్తలతో ద్వారా నమోదు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో నాతి లెనిన్ బాబు, రామకృష్ణ(మెస్ కృష్ణ), పెచ్చేటి రామకృష్ణ, కలిగితి ఏసురత్నం, రాము, పెచ్చేటి వెంకటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : జేసీ

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల, లంకలకోడేరు, బల్లిపాడు, పాలమూరు గ్రామాలలో జిల్లా జాయింటు కలెక్టర్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును, తూకం వేస్తున్న ధాన్యం బస్తాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యము తడవకుండా భద్రపరచుకోవాలన్నారు. భద్రపరుచుటకు అవకాశం లేనివారు సంబంధిత మండల అధికారులను సంప్రదించాలని, వారు సూచించిన ప్రాంతాల్లో భద్రపరుచుకోవచ్చని తెలిపారు. వీలైనంత త్వరగా కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును మసూళ్ళు చేసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు నచ్చిన మిల్లులకు ధాన్యమును అమ్ముకోవచ్చని లేదా సురక్షిత ప్రదేశాల్లో జాగ్రత్త పరుచు కోవాలని సూచించారు. వాతావరణం బాగా లేని కారణంగా వరి కోతలును రెండు రోజులు వాయిదా వేసుకోవాలని సూచించారు. మధ్య దళారులను ఆశ్రయించవద్దని, నమ్మి మోసపోవద్దని అన్నారు. 17 శాతం కన్నా తక్కువ తేమశాతం ఉన్న ధాన్యమును ప్రభుత్వం నిర్ధారించిన ప్రకారం 40.600 కిలో గ్రాములు మాత్రమే వద్ద బస్తా తూకము చూపించాలి, అంతకుమించి ఒక్క గింజ కూడా ఎక్కువ తూకము వేసి రైతు నష్టపోవద్దని అన్నారు.రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని జిల్లా జాయింటు కలెక్టరు టి. రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు భరోసా కల్పించారు. అధికారులు రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, ఇప్పటికే కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఒక్క ధాన్యం గింజ కూడా ఎట్టి పరిస్థితుల్లో తడవడానికి వీల్లేదని, అధికారులు పట్టించుకోలేదనే ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో తహశీల్దారు వై.దుర్గా కిషోర్, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రాజశేఖర్, వీఆర్వోలు,రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు, ఉన్నారు.

ఉపకార వేతన పరీక్షలు సజావుగా నిర్వహించండి : జేసీ

విశాలాంధ్ర - అమలాపురం : డిసెంబర్ 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంత వాతావరణంలో జాతీయ ఉపకార వేతన పరీక్షలు-2024 సజావుగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి పరీక్షల నిర్వహణకు నియమింపబడ్డ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాతీయ ఉపకార వేతన పరీక్షలు-2024 నిర్వహణ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 13 పరీక్షా కేంద్రాలను మూడు రెవెన్యూ డివిజన్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ 144 సెక్షన్ను పరీక్షా కేంద్రాల వద్ద అమలు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పేపర్ లీకేజ్కు ఆస్కారం లేకుండా జవాబు పత్రాలు గమ్య స్థానాలకు చేర్చడం ప్రక్రియలను పోలీసుల భద్రత నడుమ నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రాథమిక వైద్య శిబిరాలు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని, ఏపీ ట్రాన్స్కో వారు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఏపీఎస్ఆర్టీసీ వారు విద్యార్థినీ విద్యార్థులకు రూట్లలో బస్సులు నడపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా, ట్రాన్స్కో ఎస్ఈ ఎస్.రాజబాబు, డిపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ జిల్లా ఉప విద్యా శాఖ అధికారి సూర్య ప్రకాశం పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్ను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర -ఏలూరు: స్థానిక కలెక్టరేట్లో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్లు భద్రపరిచే గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోదాము తాళములు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ సేవా సమితి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామా నికి చెందిన చలపరెడ్డి రాజబాబు హైదరాబాదులో గుడినిర్మాణ పనులు చేస్తూ జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో రాజబాబు వైద్యం నిమిత్తం 20 లక్షల రూపాయలు అవసరం కావడంతో కుటుంబ సభ్యులు దాతలు సహకారం కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏలేశ్వరం డొక్కా సీతమ్మ సేవా సమితి సభ్యులు గురువారం కార్మికుని కుటుంబానికి 50 వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ వారి సేవా సమితి సభ్యులు కుర్ర గోవింద్, మెలిపాక నాగేంద్ర, నడికట్ల వెంకన్న, సిరిబోలు వీరబాబు, సిరి ఫుడ్స్ కృష్ణ, ముప్పన శెట్టి శ్రీను, మోటిపల్లి సూరిబాబు, కోరుకొండ సాయి, బుజ్జి ఉన్నారు.

మత్స్యకారుల మధ్య పార్టీల వైషమ్యాలు

వేటకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని మత్స్యకార గ్రామాలలో పార్టీల రాజకీయం రగులుతోంది. గత ఎన్నికలలో తాము వైసిపికి మద్దతుగా పనిచేశామని, మాజీ ఎమ్మెల్యే పొన్నాడకు అండగా నిలిచామని తమ గ్రామంలో కొంతమంది తమ కుటుంబాలపై కక్ష సాధింపులకు పాల్పడి తమను వేధిస్తున్నారని గెద్దనపల్లి గ్రామ మత్స్య కారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం సముద్ర తీరంలోని పర్రలో వేటకు వెళ్లగా తమపై దాడిచేసి తమ వలలను, పడవలను ధ్వంసం చేశారన్నారు. దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము టీడీపీకి ఓటువేయలేదనే కక్షతో వేటకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, పదిహేను రోజులుగా మగవారు వేటకు వెళ్లకపోవడంతో వారం రోజులుగా ఇంటిలోని వారందరూ పస్తులు ఉంటున్నామని మహిళలు కన్నీరు పెట్టుకుంటున్నారు. గురువారం పర్రలో చేపలను వేటాడుతుండగా టీడీపీకి చెందిన కొందరి ప్రోద్బలంతో పోలీసులు అక్కడికి చేరుకుని తమ మగవారు భయభ్రాంతులకు గురై పడవలను, వలలను వదిలిపెట్టి వచ్చేసారని మహిళలు రోదిస్తూ విలేకరు లకు మొరపెట్టుకున్నారు. గతంలో మాజీ శాసనసభ్యుడు పొన్నాడ సతీష్ తమకు అండగా ఉండడంతో తాము పొన్నాడకే ఓటువేసామని, పొన్నాడ ఓడిపోయిన తరువాత తాము రాజకీయాల గురించి ఎక్కడా ప్రస్తావన తేలేదు, అయినా తమ గ్రామానికే చెందిన టీడీపీ మద్దతుదారులైన కొందరు తమపై కక్షకట్టి తమకు జీవనాధారం లేకుండా చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని మత్స్యకారులు అధికారులను కోరుతున్నారు.

వాడపల్లి ఆలయంలో టిటిడి చైర్మన్ పూజలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని గురువారం టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు, కుటుంబ సభ్యులు సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇర్రిపాక జ్యోతిర్లింగాలను దర్శించుకున్న జగద్గురు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని ఇర్రిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలను శృంగేరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ విధిశేఖర భారతీ స్వామిజీ గురువారం సందర్శించారు. మహా స్వామిజీకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు స్వాగతం పలికారు. ఈ దేవాలయం విశిష్టత గురించి స్వామిజికి తెలియజేసి, దేశంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాల వద్దకు వెళ్లి అక్కడే అభిషేకించి తీసుకొచ్చిన లింగాలను ఇక్కడ ప్రతిష్టించామని నెహ్రూ వివరించారు. మొన్న వచ్చిన ఏలేరు భారీ వరదలకు కూడా ఎక్కడ చెక్కుచెదరకుండా జ్యోతిర్లింగాలు నిలబడ్డాయని భగవత్ సంకల్పంతో ఇదంతా జరిగిందని స్వామీజీకి తెలియజేశారు.

ఐదు పిహెచ్‌సిలకు ఆర్వో వాటర్‌ప్లాంట్ అందజేత

విశాలాంధ్ర - కాకినాడ : పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఐదు పిహెచ్‌సిలకు ఆర్‌ఒ వాటర్‌ప్లాంట్లను గురువారం వికాక ప్రాజెక్ట్ డైరెక్టర్ కెలచ్చారావు అందజేశారు. ఈ సందర్భంగా వికాస పిడి లచ్చారావు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ఆదేశానుసారం పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న మల్లాం, విరవ, నాగులాపల్లి, చేబ్రోలు, కోమరిగిరి గ్రామాల్లో ఉన్న ఐదు పిహెచ్‌సిలకు ఆర్‌ఒ వాటర్ ప్లాంట్లను అందజేశామని వీటిని శ్రీసిటీ నెల్లూరులో ఉన్న ఇండస్ కాఫీ ప్రై.లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సిల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. ఆలమూరు సర్కిల్ పరిధిలోని మండపేట మండలం ద్వారపూడిలో మట్ట వెంకటలక్ష్మి, కేశవరంలో గుండిమేని త్రివేణి నాటు సారా అమ్మకాలు చేస్తుండగా వారు వద్ద నుంచి పది లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. ఆలమూరు మండలం చెముడు లంకలో అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్న నాగిరెడ్డి మల్లయ్య అనే వ్యక్తి వద్ద నుంచి 26 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇన్‌చార్జ్ ఏపీఎం పాలనపై అవినీతి ఆరోపణలు

- మూడేళ్లుగా ఇన్‌చార్జ్ పాలనతో కుంటుపడుతున్న కార్యకలపాలు
- పట్టించుకోని అధికార యాంత్రాంగం

విశాలాంధ్ర - పెదపూడి : ఏళ్ళ తరబడి ఇన్చార్జి పాలనలో కార్యకలాపాలు మందగించడంమే కాకుండా ఇటీ వల కాలంలో అవినీతి ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. పెదపూడి వెలుగు కార్యా లయానికి గత మూడేళ్లుగా ఇన్చార్జి పాలన కొనసాగుతుంది. పెదపూడి మండలంలో 1791 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వీటిలో సుమారు 17 వేల 910 మంది సభ్యులు ఉన్నారు. మండలంలో 18 గ్రామాలు ఉన్నాయి. 54 గ్రామ సమాఖ్యాలు ఉన్నాయి. 51 మంది యానిమేటర్లు పని చేస్తున్నారు. అయితే ఈ 18 గ్రామాలకు గతంలో ఒక ఏపీఎం ముగ్గురు క్లస్టర్ కోఆర్డినేటర్ (సీసీ)లు పనిచేశారు. అయితే గత మూడేళ్ల క్రితం వీరవేణి అనే ఏపీఎం పదవీ విరణమణ పొందారు. అనంతరం ముగ్గురు సీసీలుగా పని చేస్తున్న వారిలో ఒకరైన చినబాబు ఇన్చార్జి ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించి పని చేస్తున్నారు. అయితే ముగ్గురు సీసీలు ఒక్కొక్కరు 6 గ్రామాలు చొప్పున ఆయా గ్రామాల్లో విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే చినబాబు ఏపీఎం బాధ్యతలతో పాటు సీసీగాకూడా పనిచేయాల్సి ఉంది. ఏపీఎం అధికారిగా మండల స్థాయి, జిల్లా స్థాయి సమావేశాలకు అభివృద్ధి పనుల విషయంలో హాజరుకావాల్సి ఉంటుంది. అలాగే సీసీగా కూడా ఆరు గ్రామాల్లో పనిచేయాల్సి ఉంటుంది. సీసీగా, ఏపీఎంగా రెండు బాధ్యతలు నిర్వహించే నేపథ్యంలో పలు కార్యకలాపాలకు ఆటంకం కలుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే వెలుగు ఏపీఎం కార్యాలయంలో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయంటూ ఏపీఎం చినబాబుపై రెండు సార్లు పెదపూడి, కరకుదురు గ్రామాల్లో గోడపత్రికలు వెలిసాయి. దీంతో వెలుగు కార్యాలయంలో పలు అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సాయుధ దళాల కోసం స్వచ్ఛందంగా విరాళాలివ్వాలి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : సాయుధ బలగల జెండా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు మాసములో ఏడవ తేదిన నిర్వహించుకోంటున్నామన్నారు. సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు కృషిచేస్తాయని అనునిత్యం మన భద్రతను, దేశ క్షేమానికి సంబంధించి నిరంతరం పోరాటం చేస్తుంటారని ఆయన పేర్కొన్నారు. మాజి సైనికులు, యుద్ద వితంతువులు సంక్షేమం కోసం ఫ్లాగ్ డే సంధర్భంగా మనం అందించే విరాళాలు ఒక మంచి కార్యక్రమం కోసం సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సాయుధ దళాలు కోసం ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలన్నారు. విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం వారి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. జిల్లా పరిషత్ శాఖ, కాకినాడ బ్రాంచ్‌లోని ఖాతా సంఖ్య 620640 60623 నేరుగా జమ చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ విరాళాలు అందచేసే వారికి ఆదాయం పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ పై అవగాహన

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్లూరు మండలం పట్టాల పైడా కాలేజ్‌లో కాకినాడ డివిజన్ పోలీస్ కాకినాడ జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులలో, ప్రజలలో సైబర్ నేరాల గురించి చైతన్యం తీసుకురావడానికి, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదేశాల మేరకు కాకినాడ డిఎస్‌పి రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో పైడ కాలేజ్ పటవలలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, కోరంగి ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు ఈ దిగువన ఉదహరించిన వాటి పై అవగాహన కల్పించారు. అవి 1) డిజిటల్ అరెస్ట్, 2) స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, 3) ఎంప్లాయిమెంట్ ఫ్రాడ్, 4) ఖజ ఫ్రాడ్స్. వివిధ సైబర్ నేరాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు మరియు పోస్టర్‌లు చూపించారు. ఇవి వాట్సాప్ గ్రూపులు మరియు ఇతర ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సోషల్ మీడియాలో ప్రసారం చేయబడతాయి అని తెలియజేశారు.

సూర్యకుమారి ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి మండలం పుట్టకొండలో నియోజవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్య కుమారి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గురువారం పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశంతో నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సూర్యకుమారి తెలిపారు. పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, భద్రం, ఎంపీటీసీ నారాయణరావు, తెలుగు మహిళ సత్యవతి పాల్గొన్నారు.

పూలే పోరాటం ఆదర్శనీయం

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం : స్థానిక గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జ్ అనుశ సత్యనారాయణ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ సామాజిక సమానత్వానికి పూలే పోరాటం ఆదర్శనీయం జ్యోతిరావు పూలే భారతదేశంలో అణచివేత, అంటరానితనం, సామాజిక రుగ్మతలపై పోరాటాలు చేసిన తొలి యోధులలో ఒకరుగా నిలి చారు. అణగారిన వర్గాల పట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు, వారిని సమాజంలో గౌరవప్రదమైన స్థితికి చేర్చేందుకు చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శ ప్రాయంగా ఉంటుంది. కుల ఆధిపత్యం తీవ్రంగా ఉన్న కాలంలో ఆయన ధైర్యంగా ప్రతిఘటించి, సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఐక మత్యం అందించాలనే సంకల్పంతో పని చేశారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడి ప్రసాద్ ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిలు పైడిరాజు నల్లంశెట్టి వీరబాబు సిటీ కార్యదర్శులు గుణ్ణం శ్యాంసుందర్ అల్లాటి రాజు విన్న వాసు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకుంటే చర్యలు తప్పవు
- దోసకాయలపల్లి పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర - కోరుకొండ : ప్రజలకి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనీ తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్ సి) జిల్లా కలెక్టర్ ప్రశాంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ఆసుపత్రికి వైద్య సేవలు నిమిత్తం వచ్చిన పలువురితో ఆసుపత్రి సేవలు గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పి హెచ్ సి లో ఏఎన్ఎం లు ఎందుకు ఉన్నారో అని అడిగి తెలుసుకోవడంతో పాటు, వారు సేవలు అందించే గ్రామాల వివరాలు, ఎంత మంది గర్భిణీలు బాలింతలు ఉన్నారు, వారి అంద చేస్తున్న వైద్య అనుబంధ సేవల వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లడుతూ, ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన చికిత్స అందించడం కోసం తగిన మౌలిక వసతులు కల్పించడంతో తదనుగుణంగా పరికరాలను కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కొందరు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం సిఫార్సు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మీ ఆధ్వర్యంలో పనిచేసే ఉద్యోగుల పనితీరు పర్యవేక్షణా బాధ్యత మీపై ఉందనే విషయం కలెక్టరు గుర్తు చేశారు. ప్రతి ఒక్క డెలివరీ కేసు ను మొదటి నుంచి పర్యవేక్షణా చేయడంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేసే అవకాశం ఉందని, ఆమేరకు వైద్య సేవలు అందించే బాధ్యత మనందరిపై ఉంద న్నారు. తొలుత పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ వి. కోటేశ్వరరావు ఆసుపత్రిలో అంద చేస్తున్న సేవలను వివరించారు. ఆసుపత్రి వైద్యులు గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది అందించే సేవల వివరాలు తెలుసుకోవడం, వాటి రికార్డుల నిర్వహణ పై జూమ్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ నేపథ్యంలో సిబ్బంది రావడం జరిగిందనీ వివరించారు.

భాస్కర్ సర్జికల్ ఆర్ట్ అఫీషియల్ లింబ్స్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్రు-దేవరపల్లి: దేవరపల్లి మండలం గొల్లగూడెంలో గల భారతివికలాంగుల వృద్ధాశ్రమంలో భాస్కర్ సర్జికల ఆర్ట్ అఫీషియల్ లింబ్స్ సెంటర్ర్ ఏర్పాటు ఎంతో అభినందనీయం అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుపేర్కొన్నారు. దేవరపల్లి మండలం గొల్లగూడెంలోని భారతీయ వికలాంగులు వృద్ధాశ్రమంలో గురువారం భాస్కర్ సర్జికల్ ఆర్టిఫిషియల్ సెంటర్ ఆయన ప్రారంభించారు